COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 29.06.2021

# రుణ ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలి
# రైతాంగాన్ని ప్రయివేటు రుణాల భారినుండి కాపాడాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్ఎల్బీసీ (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) వార్షిక రుణ ప్రణాళిక ప్రతి సంవత్సరం ఘనంగా ఉంటున్నా, వివిధ రంగాలకు నిధులు ఇవ్వడంలో విఫలమవుతున్నది. దీంతో ఆర్థిక వెసులుబాటులేక కొన్ని రంగాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఏడాదైనా ప్రకటించిన రు.186 లక్షల కోట్ల వార్షిక రుణప్రణాళిక సమర్ధవంతంగా అమలు చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ప్రణాళికా ప్రకారం ప్రియారిటీ సెక్టారైన వ్యవసాయం దాని అనుబంధానికి 2020-21 సంవత్సరానికి రు.73,686 కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 60శాతానికి మించి ఇవ్వలేదు. ప్రణాళిక ప్రకారం పంట రుణాలు, మధ్య, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వకుండా నామమాత్రంగా ఇవ్వడంతో రైతాంగం ప్రయివేటు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వేసిన పంటకు రుణం ఇవ్వాలి. కానీ గుండుగుత్తగా ఇస్తున్నారు. వ్యవసాయ, దాని అనుబంద రంగాలకు ఇవ్వాల్సిన రుణాలు ధనవంతులకు వందల కోట్లలో ఇచ్చి, చిన్నరైతులకు ఇవ్వడం లేదు. పాత అప్పును బుక్ అడ్జెస్ట్మెంట్ చేసి కొత్త అప్పు ఇచ్చినట్లుగా ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీ చెల్లించే వరకు ఆగకుండా, కొత్త పంట రుణాల్లో బ్యాంకులు ముదురపెట్టుకుంటున్నాయి. రైతుబంధును కూడా అప్పు క్రింద జమ చేసుకోవడంతో రైతులకు పెట్టుబడి లేకుండా పోతున్నది. బ్యాంకు రుణము పొందని రైతులు సుమారు 20 లక్షల మంది ఇంకా ఉన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులు అర్హులైన వారికి ఇవ్వడం లేదు. సామాజిక బాధ్యతను బ్యాంకులు విస్మరిస్తున్నాయి. రుణంతో పాటు క్రాఫ్ ఇన్సూరెన్స్ కట్ చేసుకుని ప్రకృతి వైపరిత్యం సందర్భంగా పరిహారం ఇవ్వడం లేదు. కౌలు రైతులకు రుణాలు లేవు. అర్హులైన దళిత, గిరిజన వృత్తి పథకాలకు రుణం ఇవ్వకపోవడంతో వారు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు.

ఈ ఏడాది ప్రకటించిన రుణ ప్రణాళికను వంద శాతం అమలుకు పూనుకుని, ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతులను, కౌలు రైతులను ప్రయివేటు రుణాల భారిన పడకుండా చూడాలి.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి